# అడవిలో బతుకు తెరువులు - ఒకనాడు నేరం - ఈనాడు హక్కు

**వచ్చింది కొత్త చట్టం - అడవిలో మన వనరులు భద్రం - శాశ్వత హక్కులు మీ సొంతం**

**ఎవరికి తెలియజేయాలి?**

2006 అడవి హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం ప్రకారం మీరు, మీ గ్రామస్థులు అడవులను వాడుకొంటున్న వివరాలను మీ పంచాయతీ ఏర్పారచిన అడవి హక్కుల కమిటీకి తెలియజేయాలి.

**ఎటువంటి వనరులకు హక్కులు లభిస్తాయి!**

డిసెంబరు 13, 2006 వరకు మీ సాగులో ఉన్న పోడు భూములు, చీపురు భూములు, మీ గ్రామస్థులు వాడుకొంటున్న నీటి వనరులు, చేవడబసలు, మగనాలి మెట్టలు, మొగలి పొదలు, కొమ్మ సంపెంగచెట్లు, పేకబెత్తం, అటవీఫలసాయాలు, చేపలవేట, పశువులమేపు, మందుమొక్కలు, దారులు మొదలైన వాటన్నింటికి మీకు, మీ గ్రామానికి శాశ్వత అనుభవ హక్కు వస్తుంది.

**మీరు ఎలా తయారు కావాలి?**

ముందు గ్రామస్తులందరూ సమావేశమై, మీ గ్రామ సరిహద్దులతో (గడి) ఒక పటం తయారు చేయండి. అందులో మీరు వాడుకొంటున్న స్వంత పనరులు, ఉమ్మడి వనరులను గుర్తించండి. పటంలో గుర్తించిన క్రమంలో అనుభవదార్ల పేర్లు వ్రాసి పెట్టుకొని తయారుగా ఉండండి.

**హక్కుల కోసం ఎలా దరఖాస్తు చేయాలి?**

మీ పంచాయితీ గ్రామసభ 10-15 మంది సభ్యులతో అటవీ హక్కుల కమిటీ'ని ఏర్పరుస్తుంది. ఆ కమిటీకి మీ స్వంత, గ్రామ వనరుల మీద హక్కుల కోసం దరఖాస్తు చేయాలి. దరఖాస్తుతో మీ గ్రామపటం జతపరచండి. ప్రభుత్వం వారు దరఖాస్తు ఫారాలు ఇస్తారు. వాటిని నింపి గ్రామకమిటీకి ఇవ్వాలి. ఎంత త్వరగా ఇస్తే అంత మంచిది. దరఖాస్తు చేసిన తరువాత రశీదు తీసుకోవడం మరచిపోవద్దు. మీకు, అడవిహక్కుల కమిటీకి అన్ని విధాలా సహకరించడానికి ప్రతి వంద కుటుంబాలకు ఒక కార్యకర్తను సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ నియమిస్తుంది.

**హక్కులు ఇచ్చే క్రమం**

'అటవీ హక్కుల కమిటీ' మీ దరఖాస్తులు తనిఖీ చేసి, గ్రామసభ ఆమోదించిన తరువాత రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీకి పంపిస్తుంది. ఈ హక్కులు వారసత్వంగా సంక్రమిస్తాయి. అమ్ముకోరాదు.

అటవీహక్కులచట్టం, నిబంధనలు తెలుసుపుస్తకం గ్రామస్థాయి కార్యకర్తవద్ద, అటవీ హక్కుల కమిటీ వద్ద తీసుకోవచ్చు. దరఖాస్తు ఫారాలు అన్ని ప్రభుత్వకార్యాలయాలలో దొరుకుతాయి. కాని దరఖాస్తులు మాత్రం మీ గ్రామకమిటీ వద్ద మాత్రమే దాఖలు చేయాలి. రశీదు తీసుకోవడం మరచిపోవద్దు.

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ,**

**రంపచోడవరం**